క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మరికల్: మండల కేంద్రంలో ఎన్ఆర్‌జీఎస్ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం గ్రామ ప్రత్యేక అధికారి నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ పనులు నాణ్యతతో చేస్తేనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టంచేశారు. మార్చి చివరి లోపు పెండింగ్ సీసీ రోడ్లను పూర్తి చేయిస్తామన్నారు. కార్యక్రమంలో సూర్యమోహన్, వీరన్న, కృష్ణయ్య, రామకృష్ణ, ఆంజనేయులు, శేఖర్, మొగులప్ప, సత్యన్న పాల్గొన్నారు.

గురువుకు సన్మానం



మరికల్: విద్యాబుద్ధులు నేర్పిన గురువును బుధవారం పూర్వ విద్యార్థులు మరికల్‌లో ఘనంగా సన్మానించుకున్నారు. 1980–81లో మరికల్‌లో పదో తరగతి చదివిన దండు అనంతరెడ్డి, కాశీనాథ్‌గౌడ్, రామచంద్రయ్య, భగవంతచార్య అప్పట్లో విద్యను నేర్పిన బ్రహ్మయ్య ఇంటికి వెళ్లి ఆశీర్వాదం తీసుకొని ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గత అనుభవలను సర్మించుకున్నారు.

ప్రజల్లో విశ్వాసం కల్పించేందుకే కవాతు



కోస్గి: ప్రజల్లో విశ్వాసం కల్పించడమే లక్ష్యంగా ప్రత్యేక పోలీసు బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని ఎస్‌ఐ శేఖర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోలేపల్లి, హకీంపేట గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ఎన్నికలు ఏవైనా ప్రజలు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్‌ఐ ఈ సందర్భంగా సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీసు శాఖ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తుందన్నారు.

అయోధ్యకు తరలిన భక్తులు



ఊట్కూరు: మండల కేంద్రం నుంచి బుధవారం అయోధ్యకు శ్రీరాముడి దర్శనం కోసం పలువురు భక్తులు వెళ్లారు. గ్రామానికి చెందిన హనుమంతు, రోశనప్ప, చంద్రప్ప, నక్క కృష్ణయ్య, నారాయణ, ఆంజనేయులు తదితరులు ఎల్‌బీనగర్ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రత్యేక వాహనాలలో తరలివెళ్లారు.

నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండ సబ్ స్టేషన్ ఉపకేంద్రంలో గురువారం నిర్వహిస్తున్న మరమ్మతు కారణంగా విద్యుత్ అంతరామం ఉంటుందని ఏఈ సాయినాథ్‌రెడ్డి కోరారు. మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు తిర్మలాపూర్, బొమ్మన్‌పాడు, బండగొండ, గనిమోనిబండ, ఊటకుంటతండా, అభంగాపూర్‌లలో కరెంట్ కోతలు ఉంటాయని, రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

షీటీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట రూరల్: మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై అవగాహన కలిగి ఉండాలని షీటీమ్ ఏఎస్‌ఐ శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక పాతబస్టాండ్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, 1930 మహిళా హెల్ప్ లైన్ నంబర్, 87126 70398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు.





క్రిష్ణలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు



వడ్వాట్ పాఠశాలలో..



కొత్తపల్లిలో..

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు బుధవారం ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి వారిలో నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలు పెరిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు లక్ష్మారెడ్డి, పురుషోత్తం, నాగభూషణం, వెంకటయ్య, వెంకటన్న, పాషా, బుచ్చయ్య, ఉపాధ్యాయులు సోమనాథ్‌రెడ్డి, శరణప్ప, అర్చన, సావిత్రి, లక్ష్మణ్, కవిత, పద్మ, సునిత, సుజాత, సలాం, విజయశాంతి, రాములు, అనంతయ్య, యశ్వంత్, బాలకృష్ణ, పావని, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నిడుగుర్తి పాఠశాలలో..



ధన్వాడలో..



కోటకొండలో..



ఎల్లంపల్లిలో



రెనివట్లలో..



అమ్మిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో..



సర్జఖాన్‌పేట పాఠశాలలో..

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు గోవింద్



మాగనూర్: తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సబ్ జూనియర్ రాష్ట్ర జట్టుకు మాగనూర్ మండలం నేరడగం గ్రామానికి చెందిన గోవింద్ సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నారాయణపేట జిల్లా జట్టు తరఫున పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. గోవింద్ బిహార్‌లో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్ పాల్గొంటాడని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డోకూరి తిరుపతిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ వెంకటప్ప, జాయింట్ సెక్రెటరీ బాలరాజు, మరికల్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

మాగనూర్: ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు కావడంతో పరీక్ష అయిపోయాక విద్యార్థులు కేరింతలు కొట్టారు. పరీక్షలు ఎలా రాశారంటూ ఒకరినొకరు ఆరా తీసుకున్నారు. మళ్లీ కళాశాలలు తెరిచాక కలుసుకుందామంటూ వీడ్కోలు పలికారు. మాగనూర్‌లో చివరి రోజు పరీక్షకు 171 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 167 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు.



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



వత్తుగుండ్లలో పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీధర్

దామరగిద్ద: మండలంలోని వత్తుగుండ్లలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ అన్నారు. బుధవారం గ్రామంలో పర్యటించి మిషన్‌భగీరథ పైప్ లైన్ లీకేజీలను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. వెంటనే పనులు ప్రారంభించారు. రెండు రోజుల్లో మరమ్మతు పూర్తి చేసి నీటి సమస్యను తీర్చనున్నట్లు తెలిపారు. అదనపు పైప్‌లైన్ నిర్మాణంతో నీటి సరఫరా లేని ప్రాంతానికి నీటిని అందిస్తామన్నారు. అనంతరం బాపన్‌పల్లిలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ ఉదయ్‌శంకర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

దోరేపల్లిలో రోడ్డుపై మహిళల నిరసన..

మద్దూరు: మండలంలోని దోరేపల్లిలోని ఏడో వార్డులో కొంతకాలంగా తాగునీటి సరఫరా జరగడం లేదని ఆ వార్డు చెందిన మహిళలు బుధవారం గ్రామంలోని ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టారు. ఈ వార్డులో కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయడంతో కొంత మంది అడ్డుకోవడంతో పైప్‌లైన్ పనులు నిలిచిపోయాయి. దీంతో తాగునీటి సమస్యను పరిష్కరించడం లేదని ఆగ్రహించిన మహిళలు రోడ్డుపై బైఠాయించారు. దీంతో కోస్గి, మద్దూరుకు రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న మద్దూరు–2 ఎస్‌ఐ శ్యాంసుందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజయ్య అక్కడి చేరుకొని మహిళలను సముదాయించారు. రెండు రోజుల్లో పైప్‌లైన్ పనులు పూర్తి చేసి తాగునీటి సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు. పైప్‌లైన్ వేయడానికి కూడా వార్డు వారితో మాట్లాడారు. వెంటనే పనులు ప్రారంభించి తాగునీటిని అందిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

ఇథనాల్ కంపెనీ పైప్‌లైన్ పనులు ఆపాలి

క్రిష్ణా: మండలంలోని గుడెబల్లూర్ ఎత్తిపోతల పథకం పక్కనే ఇథనాల్ కంపెనీ వారు పైప్‌లైన్ ద్వారా నీటిని తీసుకెళ్లడంతో సాగునీటి కష్టాలు వస్తాయని, తక్షణమే ఆ పనులు నిలిపి వేయాలని కోరుతూ బుధవారం గుడెబల్లూర్, హిందూపూర్ గ్రామాలకు చెందిన రైతులు తహసీల్దార్ దయాకర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు కొంకల్ వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పటికే నదిలో నీళ్ల లేక రైతులు సాగునీటికి కష్టాలు ఎదుర్కొంటున్నారని, అదే విధంగా తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. ఈ సమయంలో ఎత్తిపోతల పక్కనే కంపెనీకి అవసరమయ్యే నీటిని ఎక్కువ మొత్తంలో నీటిని తరలిస్తే భవిష్యత్‌లో ఎత్తిపోతల మూతపడే అవకాశం ఉందన్నారు. అలాగే ఆ కంపెనీ నుంచి వెలువడే వ్యర్థాలను నదిలోకి విడుదల చేస్తుండడంతో కలుషితం అయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో పంపిస్తామని తహసీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

పదో తరగతి భవిష్యత్‌కు నాంది



విద్యార్థులతో ఉపాధ్యాయులు

క్రిష్ణా: పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపు అని, ఇక్కడ మంచి మార్కులతో ఉత్తీర్ణులయితే బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయని హెచ్‌ఎం నిజాముద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని ముడుమాల్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ సంవత్సరం పాటు చెప్పిన పాఠాలు ఎంత వరకు ఉపయోగపడ్డాయే మీ ఉత్తీర్ణతపై ఆధారపడి ఉంటుందని విద్యార్థులతో అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా చదువును నిర్లక్ష్యం చేయకుండగా పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నారాయణపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల, ఏయిడెడ్ డీవీఎం పాఠశాలల్లో బుధవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఆయా పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చక్కటి వేషధారణతో దేశ, దైవభక్తి పాటలకు నృత్యాలు చేశారు. రైతు, సైనికుడి ప్రాధాన్యతతో చేపట్టిన నాటికలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఎంఈఓ, పాఠశాల పూర్వపు జీహెచ్‌ఎం జయతీర్థ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు.



గ్రౌండ్ స్కూల్ కీడాపోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు



ఏయిడెడ్ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

నిధుల మంజూరు హామీపై హర్షం

నర్వ: మండలంలో కొత్త సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ల ఏర్పాటుకు నిధుల మంజూరు చేసేందుకు మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం వారు మాట్లాడుతూ.. మండలంలో మొత్తం రూ.82.70 కోట్లతో కొత్త, పాత లిఫ్ట్ ఇరిగేషన్లను ఏర్పాటు చేసేందుకు, మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీటిని అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభ్యర్థన మేరకు భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. ఇందులో ప్రధానంగా సాగునీరు లేక కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న జంగంరెడ్డిపల్లి, పాథర్చేడ్, ఉందేకోడ్, గాజులయ్యతాండ, బుడ్డెగాని తాండ, కన్మనూర్, ఎక్లాస్‌పూర్, నర్వ, రాజుపల్లి గ్రామాలకు సాగునీరందించేందుకు రూ.75.35 కోట్ల వ్యయంతో రూపకల్పన చేయనున్నారన్నారు. ఈ లిఫ్ట్ ద్వారా దాదాపు 7 వేల ఎకరాలకు సాగునీరు అందనునందన్నారు. దీంతో పాటు గత కొన్ని రోజులుగా నిధుల లేమితో జీర్ణోద్ధరణ లేకుండా మూతపడుతున్న చంద్రఘడ్, నాగిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకానికి రూ.2 కోట్లతో మోటార్ల మరమ్మత్తు, మన్నెవాగుపై గున్ముక్ల, యమునోనిపల్లి వద్ద కాజ్‌వే నిర్మాణానికి రూ.5.35 లక్షల మంజూరు చేయడానికి హామీ ఇచ్చారన్నారు.

భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మాగనూర్: మండలంలోని ఆయా గ్రామాల నుంచి మక్తల్ నియోజకవర్గం సంగంబండలో జరిగిన ప్రజాదీవెన సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ కోసం రూ.1200 కోట్లు



మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

మక్తల్: మండలంలోని సంగంబండ రిజర్వాయర్ వద్ద బండరాయిని పరిశీలించేందుకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఎద్దుల బండిపై సంగంబండ రిజర్వాయర్ పనుల పరిశీలనకు వెళ్లారు. అనంతరం సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ కోసం రూ.1200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మారెడ్డి, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి, టీపీసీసీ గీత కార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ నాగరాజుగౌడ్, ఎన్ఆర్‌ఐ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు గడ్డంపల్లి హన్మంతు, మణెమ్మ, చంద్రకాంత్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామేశ్వరి, కౌన్సిలర్ రాధిక, ఎంపీటీసీ తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన





పులిమామిడి పాఠశాలలో..

మాగనూర్: ఎంపీ ఎన్నికలు 2024 సందర్భంగా మాగనూర్ తహసీల్దార్ సతీష్‌కుమార్ మండలంలోని కొత్తపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు గురువలింగంపల్లి ప్రాథమిక పాఠశాలలోని పీఎస్ 61, 62, 63 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన తాగునీరు, వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుబ్బన్న పాల్గొన్నారు.

ఊట్కూరు: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఎంపీడీఓ ధనుంజయ పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పులిమామిడి, బిజ్వార్, ముగ్దుంపూర్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు పరిశీలించి మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో కమల వికాసం తథ్యం

నారాయణపేట రూరల్: రెండో విడత టికెట్ల కేటాయింపులో మహబూబ్‌నగర్ ఎంపీ సీటును డీకే అరుణకు కేటాయించడంపై బీజేపీ నాయకులు రతంగపాండురెడ్డి, శ్రీనివాసులు, రఘురామయ్యగౌడ్, రఘువీర్‌యాదవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పాలమూర్ సీటుతో పాటు మరో 11చోట్ల బీజేపీ గెలిచి అమిత్‌షా మాటను నిలబెట్టుకుంటామని తెలిపారు. కార్యకర్తలు సమిష్టి కృషితో డీకే అరుణ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా వీరేష్

దామరగిద్ద: మండలంలోని మొగుల్‌మడ్క గ్రామానికి చెందిన వీరేష్‌కుమార్‌ను సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా ఎన్నుకోవడంపై మండల యువజన కాంగ్రెస్ నాయకుడు శివకుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి సోషల్ మీడియా వేదికగా కృషి చేయడంతో ఆయన సేవలకు గుర్తించి రాష్ట్ర పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, కుంభం శివకుమార్‌రెడ్డి, చిట్టెం అభిజయ్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అటవీ సిబ్బందికి జింక అప్పగింత

మరికల్: కుక్కలు వెంబడించడంతో అడవిలో నుంచి గ్రామ శివారులోకి వచ్చిన జింక పిల్లను పోలీసులు అటవీ సిబ్బందికి అప్పగించారు. బుధవారం మరికల్ శివారులో జింక పిల్లను కుక్కలు తరుముకుంటు వ్యవసాయ పొల్లాలోకి వచ్చాయి. గమనించిన రైతులు జింకలను రక్షించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వెంటనే పోలీసులు అటవీ శాఖ సిబ్బంది సమాచారం అందించడంతో వారు వచ్చి జింక పిల్లను తీసుకెళ్లారు.